ప్రధాన కథ

# పులిపిల్ల

సీతారామయ్య కాలానికి కళ్ళెం వేయడంలో కడు సమర్థుడు. శనివారం వచ్చిందంటే—ఆదివారం వస్తుందని—లేను మకటం లేని మహారాజునని సంతోషిస్తూ వుంటాడు. శనివారం మాత్రం వచ్చినపుడు— శనివారానికి నలభై ఎనిమిది గంటలుంటే బావుండునని అనుకుంటూ వుంటాడు. కారణం అదివారం రావడం ఆలస్యమవుతుందని - అదివారం రావడం వచ్చి ఇట్టే వెళ్ళిపోతుందని అతని బెంగ. ఆదివారం రానూ వస్తుంది, వెళ్ళనూ వెళ్తుంది. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలయినా లేవకుండా ముసుగుతన్ని పడుకోవడం సరదా, మెలుకువగా ఉన్నా లేవడు. దమయంతి—అంటే తన భార్య తను ముద్దుగా పిలుచుకుంటున్న—ఇంతి — బెడ్ కాఫీ తెచ్చినపుడు మాత్రం కళ్ళు తెరచి— ఆమెను సూర్యుణ్ణి చూసినట్లు చూసి—ఆ తెచ్చిన కాఫీ అమృత తుల్యమనుకొని భరోసాగా పది కాలాల పాటు నిరాఘాటంగా జీవితం సాగించవచ్చునని తలపోస్తు మళ్ళీ ముసుగులో జొరబడ్డాడు. ఆ సమయంలో శివ కేశవులు వచ్చినా ముసుగులోంచి బయటకు రాడు. ఆ ముసుగులోని ఆనందమేమిటో అతనికే తెలియాలి. ఆ సమయంలో శీతారామయ్యను పలకరించడానికి, మెలుకువ తెప్పించే ప్రయత్నం చేయడానికి కూడా దమయంతికి చాలా భయం. శీతారామయ్య మూడో కన్ను ముసుగులో వుంటుంది. పాలాక్షుడి ఎదుటబడే సాహసం ఎవరికి ఉండదు. ఆ మాట కొస్తే ఉగ్ర నరసింహస్వామే శీతారామయ్య కన్నా చాలా మెరుగని చెప్పచ్చు.

శ్రీకృష్ణభగవానుడు సూర్యుడికి చక్రం వేసి అడ్డు పెట్టినట్లు శీతారామయ్య శనివారాన్ని త్వరగా అయిపోనివ్వడు. శనివారం నాడు నిద్రాదేవి ఒడిలోకి చేరేటప్పటికి కనీసం రాత్రి ఒంటి గంటయినా అవుతుంది. స్నేహితులతో సరదాగా నడిపి ఏ 'రమ్మీ' ఆటలోనో— లేకపోతే రెండో ఆట సినిమాకు వెళ్ళి—అదీ లేకపోతే ఏదో నవల చదువు కుంటోనో — ఇలాంటి వాటికి ఏమీ అవకాశం లేనప్పుడు దమయంతితో సరాగాలాడుతో శనివారాన్ని చాలా సేపు ఆపుతాడు—

శనివారాన్ని ఆపుతున్న సమయంలో దమయంతి వచ్చి—

"ఏవండీ...అబ్బాయి రేపు ప్రొద్దున బండికి బొంబాయి నుండి వస్తున్నాడు—మీరు ఆరుగంటలకే లేచి స్టేషనుకు వెళ్ళాలి .... పెందలాడి లేస్తారు కదూ ...?'' అన్నది.

మెలుకువ వస్తే అలాగే వెళ్తానుర అని శనివారంతో ఇంకా యుద్ధం చేస్తున్నాడు. శీతారామయ్య.

## 'వెంబాశా'

శీతారామయ్య ఉద్యోగంలో చేరి ఇరవై ఏళ్ళు దాటింది. ఉద్యోగంలో చేరినప్పుడే తను తండ్రి అయినానని గర్వపడేవాడు. తన పేరులా కాకుండా నాజూకుగా ఉండాలని 'దివాకర్' అని పేరు పెట్టుకున్నాడు. సూర్యుడంటే అతనికి చాలా నమ్మకం. ప్రత్యక్ష దైవం అంటూ ఉంటాడు. దివాకర్ పెరిగి పెద్దవాడవుతుంటే వాడి మీద ఆశలు పెంచుకొని— వాణ్ని ఒక ఆదర్శప్రాయమయిన వాణ్నిగా చేయాలని తహతహ లాడుతూ ఉండేవాడు తను ఉద్యోగరీత్యా బదలీలవల్ల అనేక ఊళ్ళు తిరగటం వల్ల స్కూల్ ఫైనల్ కాగానే వాణ్ని విడిగా ఉంచి హాస్టల్లో చదివించాడు. అప్పటికే వాడు బాగా పొడుగు ఎదిగి శీతారామయ్యను మించేడేమో అనిపించేట్టుగా ఉండేవాడు. తను ఇన్ని ఊళ్ళు తిరిగినా వాడు ఒక చోటె ఉండి బియ్యే కూడ పూర్తి చేశాడు. శలవలకు మాత్రం అప్పుడప్పుడు వచ్చేవాడు—బియ్యేలో క్లాసు వచ్చింది. దాంతో దివాకరుడు దేదీప్యమానంగా వెలిగాడు. ఆ వెలుగే అతన్ని బొంబాయి తీసుకెళ్ళింది. మంచి ఉద్యోగంలో చేరాడు దివాకరుడు ఉద్యోగ నిమిత్తం అక్కడకు అక్కడకు వెళ్తున్నాడని శీతారామయ్యకు తెలియదు, తన దగ్గర అర్జంటుగా డబ్బు కావాలని తీసుకొని వెళ్ళాడు. దేశం తిరగడానికి వెళ్ళేడేమో ... పోనీ కొంత అనుభవమూ ప్రపంచ జ్ఞానము వస్తాయని 'సరే' నన్నాడు. దివాకరుడు మూడోది— అంటే ఉద్యోగం కూడా సంపాదించేడు. ఎంత జీతమో, ఎలాంటి ఉద్యోగమో శీతారామయ్యకు తెలియదు, తెలుసుకోవాలని అనుకోలేదు. ఎప్పుడూ ఉత్తరాలలో— ఈ విషయం వ్రాసేవాడు కాదు. కొన్నాళ్ళు ఉద్యోగం చేసేక తల్లి దండ్రులను చూడాలన్ని నాలుగురోజులు శలవు పెట్టి వస్తున్నాడు. తెల్లవారగానే దమయంతి వచ్చి శీతారామయ్యను నిద్రలేపడానికి ప్రయత్నం చేసి ఓడిపోయింది. ఉ...ఉ...అగి కొద్దిగా మూలిగి శీతారామయ్య ముసుగులో మొరాయించాడు.

రైలు దిగి నేరుగా టాక్సీలో ఇంటికి వచ్చాడు దివాకర్, వస్తూనే కిల కిలా నవ్వుతుంటూ ఆప్యాయంగా తల్లినీ.... చెల్లాయిలను పలుకరించాడు అన్నయ్య బొంబాయినుండి వచ్చాడని చుట్టుమూగారు. దమయంతి దివాకరుని చూడగానే దిష్టి తీసివేసింది. తండ్రిని మించిన ఒడ్డూ పొడుగూ అయినాడు, పసిమిఛాయతో నిగ నిగ లాడుతూ ఎవరిని పడ్తే వాళ్ళను మోహింప చేసేట్టుగా ఉన్నాడు. తను తెచ్చిన పెట్టెలోని ప్యాకెట్లు ఒక్కటొక్కటే తీసి అందరికీ ఇస్తున్నాడు చెల్లాయిలకు రకరకాల బట్టలూ, స్వీట్స్, మంచి పుస్తకాలు... తల్లికి చీరె... ఇవన్నీ చూసి దమయంతి మురిసి పోయింది. అమ్మా నాన్నగారు ఎలా ఉన్నారమ్మా .... ఆరోగ్యం బాగా ఉంటున్నదా ?.... అని కుతూహలంగా ప్రశ్నిస్తుంటే ......

ఈ రోజు ఆదివారం ....నీకు తెలుసు కదూ.... ఇంకా ఆయనకు సూర్యోదయం కాలేదు.

నీ వంట్లో ఎలా ఉంటోందిరా బాబూ, ఆ బొంబాయి నీళ్ళు నీకు సరిపడి ఆరోగ్యంగా ఉంటున్నవా ...' అని దమయంతి బుజం నిమిరింది.

నాకేం బ్రహ్మాండగా ఉన్నానని బుజాలు ఎగుర ఎగుర వేశాడు దివాకర్. చెల్లాయి తెచ్చిన కాఫీ సేవిస్తూ ఆరోజు ఇంట్లో అందరికి పెద్ద పండుగలా వుంది. దమయంతి సంతో

(తరువాయి ప్రక్క పుటలో)

## పులి పిల్ల

(ప్రక్కపుట తరువాయి)

షానికి అంతులేదు బొంబాయిని గురించిన కబుర్లూ విశేషాలు చెప్తున్నాడు అందరూ ఆలకిస్తున్నారు.

శీతారామయ్య కూడా ముసుగు లోంచి వింటూ తనలో తను సంతోష పడుతున్నాడు. ముసుగులోంచి బయటకు వచ్చే సుముహుర్తం ఇంకా రాలేదు. దివాకరుడింత వాడయ్యేడని మురిసి పోతున్నాడు—ఇంతింతై బ్రహ్మాంతై అన్నది జ్ఞాపకం వచ్చింది శీతారామయ్యకు.

త్వరత్వరగా తన పనులన్నీ ముగించుకొని స్నానం చేసి....బట్టలు వేసుకొని.... పేపరు చదువుతూ... తన తండ్రి ఇంకా లేవలేదని... అప్పుడప్పుడు అటు వైపు చూస్తూ....ఏవో ఆలోచనల్లో తనలో తను నవ్వుకొంటున్నాడు. ఇంతలో 'ఫోన్' మోగింది. తనందుకొని దివాకర్ స్పీకింగ్.... అంటే శీతారామయ్య గారి అబ్బాయిని... అంటూ సంభాషణ ప్రారంభించాడు. అవతల మాట్లాడుతున్నది ప్రసాదురావు శీతారామయ్య స్నేహితుడు

"చూడు...దివాకర్ ... నేను మరో స్నేహితుడూ మీ ఇంటికి పదకొండు గంటలకు వస్తున్నాం. ఈ రోజు బ్రిడ్జిసెషన్ మీ ఇంట్లోనే...మీ నాన్నగారికి చెప్పు.... బహుశ మరో స్నేహితుడు గూడా రావచ్చు....అంటూ ప్రసాదురావు ఫోను పెట్టేశాడు

ఇంతతో ముహూర్తం సమీపించింది. ముసుగులోంచి బయట పడ్డాడు. శీతారామయ్య లేస్తూనే...'ఏరా.. బండి రైట్ టైమేనా...ఏమిటి విశేషాలు...' అంటూ దివాకరుని పలుకరించాడు. "సరిగ్గా టైముకే వచ్చింది నాన్నా....మీ ఆరోగ్యం బావుంటోందా..." అని ఆప్యాయలగా దగ్గరికి వచ్చి కూర్చున్నాడు కుశల ప్రశ్నలు అయిం తరువాత శీతారామయ్యతో పాటుకు కాఫీ అందుకున్నాడు దివాకర్. ఇంతలో ఏవండీ ..మనవాడు మీకేంతీసుకు వచ్చారో చూశారా... అంటూ ఓ ప్యాకెట్టు ముందుంచింది. "ఏవిటాని.... ఈ వేషాలు .... నీవూనూ. ఎందుకివన్నీ తేవడం ... వేనేమన్నా అల్లుణ్ణా...అని నవ్వేశాడు.

ఇంకా ఇంటి అల్లుడేగా నాన్నాగారు... అంటూ దివాకర్ నవ్వులో కలిసి పోయినాడు.

నాకెందుకురా ఈ వయసులో ఈ పెర్లిన్ ేసూటుగుడ్డ 'అని వ్యాఖ్యానించాడు. శీతారామయ్య .. ఇది 'పెర్లిన్' యుగంగా మరి అన్నాడు దివాకర్.

అనుకున్న సమయానికి ప్రసాదురావు మిత్రులూ దిగారు. బ్రిడ్జి టేబిల్ ప్రారంభించారు. నాలుగో పార్ట్నరు రాలేదు. నేనున్నానని దివాకరు ముందుకు వచ్చాడు. దివాకరుని మిగతా వాళ్ళకు పరిచయం చెయ్యలేదు. శీతారామయ్య తనకు తనే పరిచయం చేసుకున్నాడుదివాకరు. అతనూ ప్రసాదురావు ఒక వైపూ శీతా రామయ్య – మిత్రుడు ఒక వైపు కూర్చుని ఆడుతున్నారు. ఆట మంచి పట్టులో వుంది. దివాకర్ 'బిట్' చేసినప్పుడల్లా గెలుస్తూనే వున్నాడు. శీతారామయ్యకు ఆశర్చ్యం వేసినా బయటకు కన్పర్చలేదు. మిగతావాళ్లు దివాకరుని అభినందిస్తున్నాయి సంభాషణలో... అన్నివిషయాల్లోనూ దివాకర్ అంతో ఇంతో మాట్లాడుతూనే ఉన్నాడు.

ఎక్కువగా ఇంగ్లీషులో దొరల స్టైల్‌లో మాటాడుతున్నాడు అతను మట్లాడుతుంటే ఇంట్లోవాళ్ళకు ఇబ్బందిగా ఉంటుంది. హాలులోని మధ్య తలుపువేసి వచ్చాడు దివాకర్ ఆటమంచిరక్తిగాఉంది. ప్రసాదరావు సిగరెట్‌తీసి...అంతరికీ ఆఫర్ చేశాడు. దివాకర్‌కూడా ఒకటి తీసుకొని ముట్టించాడు.... with your permission daddy అంటూ.... శీతారామయ్య ఆశ్చర్య పడలేదు

మొత్తంమీద ప్రసాదురావ్ వాళ్లేనెగ్గేరు ఆటముగించి వెళ్ళిపోతూ సాయంత్రం కలుసుకుందాం. అలాబయటకు ఎక్కడకన్నా వెళ్దాం అన్నాడు ప్రసాదురావు వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. 'సరే'నని సంతోషంగా తలూపేడు శీతారామయ్య.

x x x

అలా షికారు వెళ్దాం రారా...అంటూ శీతారామయ్య దివాకర్‌ని వెంటతీసుకొని 'ఆబిడ్స్' వైపు బయలు దేరేరు. దారిలో ప్రసాదరావు మరో మిత్రుడు కలిసేరు. కబుర్లు చెప్పుకుంటూ "త్రీఏసేస్" వైపు దారితీసేరు. దివాకర్ అటూఇటూ చూస్తున్నాడు. నలుగురితో నారాయణా అనుకున్నాడు. నలుగురు ప్రత్యేకంగా ఒకమూల కూర్చున్నారు. తండ్రి కొడుకువైపు. కొడుకు తండ్రివైపు ముఖముఖాలు చూసుకున్నారు. దివాకర్ ఏదోనేరం చేస్తున్నట్టుగా బాధపడ్డాడు కానివివ్వుతూనే అందరితోనూ మాట్లాడుతున్నాడు.

"మా నాన్నగారి ఆరోగ్యం కోసం" అంటూగ్లాసుఎత్తి అందరిగ్లాసులూ తాకించాడు. శీతారామయ్య గ్లాసులోంచి దివాకర్ వైపుచూస్తున్నాడు. చాలా నెమ్మదిగా "సిప్" చేస్తూ సాహిత్యాన్ని గురించి–అంతర్జాతీయ సమస్యలగురించి మాట్లాడుతున్నాడు దివాకరుడు. లైటువెలుగు ఎక్కువలేకపోయినా ...తననెందుకోప్రత్యేకంగాప్రకాశిస్తున్నాడు సిగిరెట్టు వెలుగులో, శీతారామయ్య ఆలోచిస్తున్నాడు.

సీసాలు ఖాళీ అయింతర్వాత....దివాకరుడుబిల్లుతీసుకొని చెల్లిస్తుంటే అందరూ ఆశ్చర్యంగా చూశారు ప్రసాదురావూ వాళ్ళు వెళ్ళిపోయిం తరువాత తండ్రీ కొడుకులిద్దరూ మాట్లాడుకుంటూ ఇంటికివచ్చేరు. శీతారామయ్య . దివాకరుడూ ప్రాణమిత్రుల్లాకన్పిస్తున్నారు.

x x x

సెలవలు సరదాగా గడిపిన తరువాతదివాకరుడు తిరుగు ప్రయాణం సిద్ధమయినాడు. శీతారామయ్యకు స్టేషనుకు వెళ్ళాలనిపించింది– స్టేషనుదగ్గర... ఒరే... ఏమీఅనుకోకు ఆరోజునిన్ను నాస్నేహితులకు పరిచయం చేయలేదు. నీవేఅల్లుకు పోయినావు నీవుచాలా మారేవురా... కంగ్రాట్స్... అన్నాడు.

"మా ఆఫీసులో ఛీఫ్ ఎకౌంటెంటు తెలుగువాడునాన్నా... వాళ్ళమ్మాయి బాగానే ఉంటుంది....నీకభ్యంతరం లేకపోతే...."

అంటూనీళ్లు నమిలేడు దివాకర్....

"అంతదాక వచ్చిందన్నమాట....చాలసంతోషం ముహూర్తం..." అని శీతారామయ్య భుజం నిమిరాడు.

రైలు కదుల్తుండగా శీతారామయ్య కళ్ళు చెమర్చినై !!

★